



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 1 మే 2025 12 పేజీలు


## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే
# రైస్ మిల్లులకు తరలించాలి

సూర్య ధర్మారం

2లో

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకోవాలి



## యాసంగి పంట కొనుగోలు
# వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలూ పెట్టవద్దు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్ నుండి (మిగతా 2లో)




## మే 22న కరీంనగర్‌లో
# హిందూ ఏక్తా యాత్ర

- భారీ ఎత్తున నిర్వహణకు ఏర్పాట్లు షురూ...

2లో

- ఏక్తా యాత్ర గోడ ప్రతిని ఆవిష్కరించిన ఆర్ఎస్ఎస్, వీహెచ్ పీ నేతలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి




# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## - నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకోవాలి - ధర్మారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య ధర్మారం**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని దొంగతుర్తి, ఖిలా వనపర్తి, శాయం పేట, నంది మేడారం గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఖిలా వనపర్తి గ్రామంలో పల్లె దవాఖాన, నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని,



తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులోకి తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఖిలా వనపర్తి పల్లె దవాఖానా పరిధిలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా ఏ.ఎన్.ఎం.లు చెక్ అప్ నిర్వహించి అవసరమైన టీకాలు వేసుకునేలా చూడాలని అన్నారు. నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పరిశీలించి, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ, మధుమేహం వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్



సెంటర్ ను పరిశీలించి మిగిలి ఉన్న పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బంజెరూ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన 71 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్ల లోపు ఇండ్ల నిర్మాణం లో 4 విడతల లో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం విడుదల చేయడం జరుగుతుందని,పనులు ప్రారంభించనీ లబ్ధి దారులను వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ .హౌసింగ్ రాజేశ్వర్ , తహసిల్దార్ వకీల్ , వైద్యులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుష్మిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పరీక్షల్లో విద్యోదయ విద్యార్థుల విజయకేతనం

**సూర్య జమ్మికుంట**

బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో జమ్మికుంట విద్యోదయ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అత్యధిక మార్కులతో చరిత్ర సృష్టించారు విద్యోదయ పాఠశాల కు చెందిన పి ఈశ్వర ప్రసాద్ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి జిల్లా ర్యాంకు సాధించాడు అదేవిధంగా ఇతర విద్యార్థులు పి తేజశ్రీ 569 డి అశ్రిత 566 ఎం నాగరాజు 562 వర్షిని 561సన 561 అభిరామ్ 560మార్కులు సాధించారు ఈ సందర్భంగా విద్యోదయ విద్యాసంస్థల డైరెక్టర్ ఏభూషిఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ సంస్థకు కీర్తికి తీసుకువచ్చారని కొనియాడారు గ్రామీణ ప్రాంత విద్యార్థులతో అద్భుతమైన మార్కులు సాధిస్తున్న విద్యోదయ విద్యా సంస్థలు రానున్న రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు

## జిల్లాలో 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.10వ తరగతి లో మొత్తం 7387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి తెలిపారు.

# మే 22న కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్ర

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను ఈసారి కనీవినీ ఎరగని రీతిలో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా మే 22న కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర" నిర్వహించాలని నిర్ణయించారు. వేలాది మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్న నిర్వాహకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర" పోస్టర్ ను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహా సంఘ చాలకులు డాక్టర్ సి.హెచ్ రమణాచారి, విశ్వహిందూ పరిషత్ కరినగర్ జిల్లా అధ్యక్షులు ఇ. మధుసూదన్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోబక్క, మాజీ మేయర్లు యాదగిరి సునీల్ రావు, డి. శంకర్, వాసాల రమేష్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, మాజీ కార్పొరేటర్ వంగల పవన్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కన్నబోయిన ఓదెలు, కొట్టే మురళీకృష్ణ, కరీంనగర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కరండ్ల మధుకర్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, సొల్లు అజయ్ వర్మ, ఎలక్షన్స్ సెల్ కన్వీనర్ బండ రమణారెడ్డి, బల్బీర్ సింగ్, దాసరి రమణారెడ్డి, మామిడి చైతన్య, పుప్పాల రాము తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఏటా హిందువుల సంఘటన శక్తిని, స్వాభిమానాన్ని చాటేందుకు సాంప్రదాయంగా, వైభవంగా గత కొన్ని సంవత్సరాలుగా బండి సంజయ్ కరినగర్ లో హిందూ ఏక్తా యాత్రను చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ యాత్రను దిగ్విజయవంతం చేసేందుకు ఈసారి వివిధ కులాల, ప్రజా, అధ్యాత్మిక సంఘాల నాయకులు భాగస్వాములవుతున్నారు. అందులో భాగంగా ఈరోజు నిర్వహించిన 'హిందూ ఏక్తా యాత్ర' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నగర పురోహితులు మంగళంపల్లి శ్రీనివాస శర్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దండు



అంజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, రెడ్డి సంఘం అధ్యక్షులు జగ్గారెడ్డి, కాపు సంఘం అధ్యక్షులు బొమ్మరాతి రామచంద్రం, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం, పోపా అధ్యక్షులు పోలు సత్యనారాయణ, వెలమ సంఘం అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాలరావు, యాదవ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, ప్రసాద్, కురుమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐలయ్య %ు% రాజు, వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్రం జిల్లా అధ్యక్షులు చిదుర సురేష్, ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జడిగే సాయి కృష్ణ, వాసవి సేవా కేంద్రం డైరెక్టర్ %ు% ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కైలాస నవీన్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తొడుపునూరి కరుణాకర్, మేదరి సంఘం పట్టణ అధ్యక్షులు రమేష్, మార్వాడి సమాజ్ ప్రతినిధి కమల్ ముందడ, సింధు సమాజ్ బాధ్యులు మోహన్ లాల్, గురుద్వారా కమిటీ అధ్యక్షులు సర్దుల్ సింగ్, నాయి బ్రాహ్మణ జిల్లా %ు% పట్టణ అధ్యక్షులు నీలం మొండయ్య, కంది వెంకటేశ్వర్లు, నేతకాని సంఘం బాధ్యులు జాడి బాల్రెడ్డి, గాండ్ల సంఘం బాధ్యులు జక్కని సంపత్, మేర సంగం ప్రతినిధి పవన్, రజక సంఘం ప్రతినిధులు బాలయ్య, కనకయ్య, బట్రాజు సంఘం జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రాజు తదితరులు పాల్గొని మే 22న జరిగే హిందూ ఏక్తా యాత్రను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంద ని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసం గి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొను గోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 76 వేల 600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. రైతులకు రూ. 76 కోట్లు చెల్లింపులు జరిగాయని తెలిపారు. 4 లక్షల 82 వేల గన్నీ సంచులు, 5 వేల తార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 16 ఆటోమేటెడ్ ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యం శుభ్రపరుస్తున్నారని తెలిపారు. 8 డ్రయర్లను త్వరలో కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గోదాముల్లో 95 వేల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం ఉందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డీఎం రజనీకాంత్ పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వంపై సోషల్ మీడియాలో ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టిన బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయగా బుధవారం వారు కోర్టుకు హాజరయ్యారు. గత కొంత కాలం క్రితం సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టడంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా బుధవారం బిఆర్ఎస్ నాయకులు మ్యాకల సాగర్ రెడ్డి, పోతరవేణి అనిల్ కుమార్, ఎడ్ల రాకేష్, షేక్ అర్షద్ లు హాజరయ్యారు. కాగా పోలీస్ కేసులకు తాము భయపడేది లేదని, ప్రజల కోసం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తామని వారన్నారు.

# 'పది'లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

**- మండల టాపర్‌గా విష్ణు ప్రియ 580 ఆదర్శ పాఠశాల**

**- ద్వితీయ స్థానం ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాల ఎన్. రిత్విక 577**

**- గంభీరావుపేటలో 99.26% ఉత్తీర్ణత**

**సూర్య గంభీరావుపేట**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పది ఫలితాలలో బాలికలే సత్తా చాటారు. దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థి విష్ణు ప్రియ 580/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ప్రై వెట్ పాఠశాల విద్యార్థిని ఎన్ రిత్విక 577/600 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఆర్ విజ్ఞ రెడ్డి 573, సిహెచ్ వైష్ణవి 553, కే అలేఖ్య 551, టీ స్పందన 549, కే అస్మిత ఐదు 548, మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సాయి కృపాకరన్ 551, గంట శ్రీకర్ 543, గడ్డం దుర్గాప్రసాద్ 539, దూసర సృజన్ 530, 9 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఆల్వా వైష్ణవి 567, చిట్టెంపల్లి ఐశ్వర్య 564, 44 మందికి 500కు పైబడి మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలలో ఎన్ రిత్విక 577, ఎల్ శ్రీమన్విత్ 569, పి అశ్విత 568 కే శృతి, 568 కే సంకీర్తన 563, ఎస్ దివ్య 560, ఎం ఆశ్రిత్ 559, కే రేవతి 554, ఏ అమూల్య 550, నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎన్ నిహారిక 571, జి కిరణ్ మై 569, 56 మంది





విద్యార్థినిలు 500 పైబడి మార్కులు సాధించారు. జిల్లా పరిషత్ మల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో ఎం సృజన 553, పి అక్షిత 546, జే రాహుల్ 527 మార్కులు సాధించారు. లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం సాధిక 568, పి శ్రీజ 557, ఎం ప్రణవి 554, పి అక్షిత 551, 50 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులకు 500 పైబడి మార్కులు సాధించారు. దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిప్పల విశాల్ 561, పొన్నాల వినీల 531, 11 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దిడ్డీ హరిప్రియ 570, అబ్బ తిని వరుణ్ 567, తారక ప్రసన్న 563, వంగపల్లి సాయి ధ్రువిత్ 560, 41 మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు సాధించారు. నాగంపేట జిల్లా పరిషత్ పాఠశాలలో డి. గాయత్రి 554, ఏం దీక్షిత 546, జి సూర్య కిరణ్ 542, 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. గజ సింగవరం జిల్లా పరిషత్ పాఠశాలలో పంతం ఉదయ్ కుమార్ 570, జజ్జరి శ్రీజ 552, లగి శెట్టి నందిని 549, పిట్ల గోపీచంద్ 533 మార్కులు సాధించారు. సముద్రాలింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఎం వైష్ణవి 545, భానుప్రియ 532, రచన 524 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో అనస్ ఇబ్రహీం 539, ఎండి కరీం 462, ఆయేషా మతిన్ 435 మార్కులు సాధించారు. ముచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జి చరణ్ తేజ 560 కే సాత్విక 555 జి దీక్షిత 549 సిహెచ్ నవ్య శ్రీ 539, 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కాల్వ వైష్ణవి 567, చిట్టెంపల్లి ఐశ్వర్య 564, 44 మందికి 500 పైబడి మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా 99.26% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 542 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు ఫెయిలయ్యారు. మొత్తం 538 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి నట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అత్యధిక మార్కులు సాధించిన ఆయా పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలంటూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శాంతి ప్రదర్శన

**సూర్య సిరిసిల్ల టౌన్**

మధ్యభారతాన అటవీ ప్రాంతలలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని, ఆదివాసి జాతిని హరించివేస్తున్న ఆపరేషన్ కగార్ ను నిలుపుదల చేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అఖిలపక్షం నాయకులు సిరిసిల్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద శాంతి ప్రదర్శన చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని శాంతి ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. చత్తీస్ ఘడ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల అటవీ ప్రాంతంలలో గత వారం రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నది. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారు. ఇప్పటికే



హెలికాప్టర్స్, డ్రోన్‌ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్‌లు జరుగుతున్నాయన్నారు. గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయన్నారు. ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతు న్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లోనూ వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయి. కర్రెగుట్టపై ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆది వాసులను వందలాదిగా పోలీసులు అదు పులోకి తీసుకున్నారు. అమా యకులైన వీరిని కాల్చి చంపి మావో యిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉందన్నారు. పోలీసులు అదుపులో ఉన్న ఆదివాసీలను వెంటనే విడుదల చేయాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకొని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఎం కార్యదర్శి ముషం రమేష్, సిపిఐఎంఎల్ సోమిశెట్టి దశరథం, టీజేఎస్ బొజ్జ కనకయ్య, సకినాల అమర్, అంకని భాను, రాగుల రాములు, చెట్కూరి ఆంజనేయులు గౌడ్, గొట్టె రవి, పంతం రవి, మంత్రి చంద్రయ్య, మిట్టపెల్లి రాజమౌళి, దర్శనం కిషన్, బొడ్డు రాములు, వేమండ్ల రమేష్, పోకల సాయికుమార్, నక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**సూర్య సిరిసిల్ల టౌన్**





పదవ తరగతి ఫలితాలలో నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సిరిసిల్లలోని నారాయణ పాఠశాలలో 100% మార్కులతో విజయం సాధించారు. 576/600 మార్కులు సాధించిన కీసరి ఒజశ్వినిని యాజమాన్యం అభినందించారు. 600 మార్కులకు 566 జిందం సుచిత, 560 ఆసిరెడ్డి రితీష్, 553 ఐలేని షణ్ముఖ ప్రియ, 100% పాసైన విద్యార్థిని విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. విద్యార్థులలో ఉన్న కృషి పట్టుదలను చూసి భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఏజీఎం చైతన్య రావు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతరం శ్రమించిన ప్రిన్సిపాల్ జిమోల్, అకాడమిక్ డీన్ మహేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు.

## పదవ తరగతి ఫలితాలలో రుద్రంగి విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన

**సూర్య రుద్రంగి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో రుద్రంగిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మండలంలో 179 మంది మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 174 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రుద్రంగి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన పి. జాహ్నవి 561 మార్కులతో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. 559 మార్కులతో కేజీబీవీ పాఠశాలకు చెందిన వి. శ్రావన్య, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన ఎం. హాసినిలు ద్వితియ స్థానంలో నిలిచారు. మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పౌరులు తమ హక్కులు పొందాలి

**- తహసిల్దార్ నారాయణ రెడ్డి**

**సూర్య బోయినపల్లి**



సమాజంలో పౌరులందరూ తమ హక్కులు పొందాలని తాసిల్దార్ నారాయణ రెడ్డి అన్నారు బోయినపల్లి మండలంలోని జగ్గారావు పల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భూపేష్, ఎంఈఓ శ్రావణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి టీచర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో తడగోండ గ్రామంలో మే డే, కరపత్రం విడుదల

**- కార్మిక రాజ్యం స్థాపనకై కష్టజీవులారా ఏకంకండి**

**సూర్య బోయినపల్లి**

మండలం తడగోండ గ్రామ హమాలీల ఆధ్వర్యంలో మేడే, కరపత్రం ఆవిష్కరణ చేశారు. నేడు మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల



ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది . మండలంలో గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తడగొండ హమాలి కార్మికులు సంబు వీలందర్, ఇస్తారి, మేకల శీను, మేకల మహేందర్, పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
గురువారం 1 మే 2025


# ఎస్.ఎస్.సి ఫలితాలలో బీర్‌పూర్ మండల ప్రభంజనం

**- అన్ని పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత ప్రభుత్వ పాఠశాలల్లో టాప్ ర్యాంకర్‌లు**

**- ప్రభుత్వ పాఠశాలలలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు**

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో ప్రభుత్వ పాఠశాలల్లో ఈరోజు వెలుబడిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో కలుపుకొని మొత్తం విద్యార్థిని విద్యార్థులు 183 ఉండగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి ఎంఈఓ నాగభూషణం తెలియజేశారు. జిల్లాస్థాయి ప్రభుత్వ పాఠశాలల్లో బీర్పూర్ ప్రభుత్వ పాఠశాలలో ముందంజ ప్రథమ స్థానంలో కదారి అమూల్య 580 జడ్పీ హెచ్ఎస్ బీర్పూర్, ద్వితీయ స్థానంలో బుష హర్ష 576. తుంగూర్ జడ్.పి.హెచ్.ఎస్. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మొత్తంగా చూసుకుంటే జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో బీర్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు జిల్లాస్థాయిలో ముందంజలో నిలిచాయి. అత్యధిక మార్కులతో జిల్లా స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలల్లో బీర్పూర్ మండలంలోని బీర్పూర్ హై




స్కూల్ విద్యార్థి కదారి అమూల్య 580 మార్కుల తో ప్రథమ స్థానంలో, జిల్లాలో ద్వితీయ స్థానం లో తుంగూరు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ విద్యార్థి భూష హర్ష 576 మార్కులతో ద్వితీయ స్థానంలో, అదేవిధంగా మండలంలో ప్రథమ స్థానంలో ద్వితీయ స్థానంలో నిలిచారు.

**- ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం**

బీర్పూర్ మండలంలో బీర్పూర్, నరసింహుల పల్లె, తుంగూర్, కొల్వాయి నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం149 మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 100% ఉత్తీర్ణతతో ఫలితాలు సాధించారు. మండలంలో ప్రథమ ద్వితీయ స్థానాలలో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నిలవడం గమనార్హం. ఈరోజు వెలువడిన ఫలితాలతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంతో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని కదారి అమూల్య, భూష హర్షా లను ఆయా గ్రామాల ప్రజలు యువకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అభినందించారు. మండలంలో పదవ తరగతి ఫలితాల్లో అన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల అందరికీ మండల విద్యాధికారి నాగభూషణం శుభాకాంక్షలు తెలియజేశారు.

### పదవ తరగతి ఫలితాల్లో
# లిటిల్ జీనియస్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కోరుట్ల టౌన్**









పదవ తరగతి ఫలితాల్లో లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో లిటిల్ జీనియస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి,ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు.ఈ పాఠశాలకి చెందిన విద్యార్థిని సూరినేని ఇందు 588 మార్కులు సాధించి కోరుట్ల పట్టణంలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించడం విశేషం.సూరినేని ఇందుతో పాటు,పాఠశాలలోని ఇతర విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఫరాజ్ అహ్మద్ సిద్దికి 571 మార్కులు, దొంతుల మాల్య వర్షిత 569 మార్కులు, మదిహా సయీద్ 564 మార్కులు, ముక్కెర అక్షయ 558 మార్కులు,జోనఫలక్ 553 మార్కులు, జవాయి సాహితి 550 మార్కులు సాధించారు.లిటిల్ జీనియస్ హైస్కూల్ నుండి 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై,90 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా 100% ఫలితాలు నమోదు చేశారు.అందులో 48 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించటం గర్వకారణం ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను మరియు దీనికి కారకులైన ఉపాధ్యాయులను మరియు వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరెస్పాండంట్ బండి మహదేవ్,హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ,డైరెక్టర్ కొత్త రాజు,మరియు అకాడమిక్ అడ్వైసర్ కటుకం శంకర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద,ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్యరాణి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బైక్ షో రూం ప్రారంభించిన ప్రభుత్వ విప్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తాండ్రియాల గ్రామంలో నూతన ఎలక్ట్రికల్ బైక్ షో రూంను బుదవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షో రూం యాజమాని గడీల గంగప్రసాద్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆనంతరం తక్కల్లపల్లిలో గంగ పుత్రుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి గుడికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్లుగా మోడల్ స్కూల్ విద్యార్థులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి బండ్ల అమూల్య 561 మార్కులతో మండల్ టాపర్‌గా నిలవడం జరిగింది. అదేవిధంగా ఆరేపల్లి వర్షిని 549 మార్కులతో మండల సెకండ్ టాపర్‌గా కమతం అశ్విత 544 మార్కులతో థర్డ్ టాపర్‌గా పొట్టి హాసిని 543 ఫోర్త్ టాపర్‌గా నిలిచారు 90 మంది విద్యార్థులకు గాను 90 మంది ఉత్తీర్ణులై 100% రిజల్ట్‌తో పాటుగా 21 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించడం జరిగింది. అలాగే మండలంలో మొదటి పది స్థానాలను మోడల్ స్కూల్ విద్యార్థులే కైవసం చేసుకోవడం జరిగింది. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను ప్రిన్సిపల్ ఇల్లెందుల ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం రాజేందర్ ప్రశాంత్ గంగాధర్ అనిల్ రాము శంకర్ మహేష్ నరేష్ తదితరులు అభినందించారు ప్రిన్సిపాల్ విద్యార్థితో పాటుగా తల్లిదండ్రులకు సన్మానం చేశారు.

## ఎస్సెస్సి ఫలితాల్లో జగిత్యాల జిల్లా 98.20 శాతం ఉత్తీర్ణత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పదవ తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా 98.20 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ, ప్రయివేట్, మోడల్ స్కూళ్ళల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. జగిత్యాల అర్బన్ పరిధిలోని మిషన్ కాంపౌండ్ లో ని స్టేట్ హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అంతే కాకుండా పదవ తరగతి ఫలితాల్లో అత్యద్భుత మార్కులు సాధించారు. కరుణ శ్రీ 551, మనస్విని 550, అఖిల 547, రిషిక 544, మధుప్రియ 524, అక్షర 500 మార్కులతో ప్రతిభ చాటారు పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు స్వప్న వెల్లడించారు. విద్యార్థుల ఫలితాల పట్ల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి డైరెక్టర్ తిరుపతిరెడ్డి,రాజ్యలక్ష్మి, ఇంచార్జ్ మల్లికార్జున్, ఉపాధ్యాయ బృందం మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు సూర్య గ్లోబల్, మానస, జ్యోతి, ఆల్ఫోర్స్, గీతా,గౌతమ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బుగ్గారం మండలం లోని 7 ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం, బుగ్గారంలోని శ్రీ గ్లోబల్ స్కూల్లో వంద శాతం విద్యార్థులు పాసయ్యారని ప్రిన్సిపాల్ నక్క రాజు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జగిత్యాల జిల్లా నాలుగవ స్థానంలో నిలువడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్లు జిల్లా విద్యాధికారి రాము ను అభినందించారు.

## మండలంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 98.90%

**- మండల విద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు 98.90%ఉత్తీర్ణత శాతం సాధించారని బుధ వారం మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని 12 ఉన్నత పాఠశాలలో 9 పాఠశాలలు తక్కల్లపల్లి, సిరికొండ, చింతకుంట, గంబీర్ పూర్, తాండ్రియాల, బొమ్మెన, పోతారం, కథలాపూర్, మోడల్ స్కూల్‌లో 100% సాధించాయని అన్నారు.567 మార్కులతో కస్తూర్బా పాఠశాల విద్యార్థిని మధు హాసిని ప్రథమ స్థానంలో నిలిచారని అన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.పదిలో విజయ దుందుభి మోగించిన మాస్ట్రో పాఠశాల మండల కేంద్రంలోని ప్రయివేటు మాస్ట్రో పాఠశాల విద్యార్థులు పదిలో విజయ దుందుభి మోగించినట్లు కరస్పాండెంట్ ఆకుల రాజేష్ అన్నారు. మొత్తం 59 మందికి పాస్ కాగా 32 మంది 500 మార్కులకు పైగా మార్కులు సాధించారని అన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో తీగల మౌనిక 573, మని రాంచరణ్ 565, వల్ల కొండ రోహిత్ 563 ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఆకుల రంజిత్‌లు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే ప్రథమ స్థానం

**- నూకపెల్లి అదర్శ పాఠశాల స్కూల్ విద్యార్థుల ప్రభంజనం**

**సూర్య మల్యాల**



పదో తరగతి ఫలితాలు బుధ వారం ప్రకటించగా ఫలితాల్లో మండలంలో బాలికలదే ప్రథమ స్థానం నిలిచారు. మల్యాల మండల కేంద్రం లోని నూకపల్లి ఆదర్శ పాఠశాలలో SSC 2025 ఫలితాలలో వై.శివ ప్రియ 579/500, సిహెచ్ నిక్షిత 560/600 అత్యుత్తమ మార్కులను పరీక్షకు హాజరైన విద్యార్థులు 76 గాను 75 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇట్టి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి. ఆదిత్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## నూతన సిఎస్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామకృష్ణారావును జగిత్యాల ఎమ్మెల్యే డా.ఎం.సంజయ్ కుమార్ హైదరాబాద్ లోని సీఎస్ కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రామకృష్ణారావును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 1 మే 2025 5


# పదిలో బాలికలదే పైచేయి.

## - టాపర్స్ ను అభినందించిన మండల విద్యాధికారి మహేష్







**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలో బాలికలదే పై చేయిగా నిలిచింది. మండల స్థాయిలో మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్ సహస్ర వర్షిని 564/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. అందులో విద్యార్థులు ఆర్ సహస్ర వర్షిని 564, ఏ కావ్య 563, జి వేదప్రియ 561, వి దాశరధి 556, సిహెచ్ వైష్ణవి 543, టి శ్రీధర్ 534, సిహెచ్ అశ్విత 536, డి తేజశ్రీ 510, ఏ సాయి శన్మై 508, మార్కులు సాధించారు. మోడల్ స్కూల్లో 56 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 55 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య తెలిపారు. మండలంలో అత్యధికంగా మార్కులు సాధించి ప్రథమ స్థానము సాధించిన సహస్ర వర్షిని తో పాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాధికారి సిరిమల మహేష్, ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య అభినందించారు. ఉత్తీర్ణత శాతం 98.2 ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య, అధ్యాపక బృందం అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

అదేవిధంగా వేద వేదవ్యాస పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థి పోశాల అర్చన 542 మార్కులు సాధించి పాఠశాలలో టాపర్ గా నిలిచారు. అదేవిధంగా తారుపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివిన విద్యార్థి దోబిళ్ళ అక్షిత్ 499 మార్కులు సాధించి పాఠశాలలో టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల ఉపాధ్యాయులు సత్య ప్రకాశ్, కరస్పాండెంట్ ఉమామహేశ్వర్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# టెన్త్ ఫలితాలలో గాయత్రి విద్యానికేతన్ ప్రభంజనం

## - వంద శాతం ఉత్తీర్ణత నమోదు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పదవ తరగతి ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణతతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదల అయిన పదవ తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత నమోదు చేసుకున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. గాయత్రి పాఠశాల చెందిన విద్యార్థులు ఉప్పు వైష్ణవి 572, బొజ్జ అక్షర 557, బొంకూరి విష్ణు 542, మారం శ్రావ్య 542, శిఫానా అంజుమ్ 537, చింతల లక్ష్మి శ్రీ 535, గంట సందీప్ 534, గాండ్ల అనురాగ్ 512, కంచి శివ సాయి 504 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ




ఒక్కొక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, పటిష్టమైన ప్రణాళికతో, నిరంతరం వివిధ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం మూలంగానే అద్భుత ఫలితాలను సాధించడం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు రజియుద్దీన్, మహేష్, సృజన, రిజ్వాన్, లింగేశ్వర్ పాల్గొన్నారు.

# కమాన్ పూర్ మండలం లో 95 శాతం పదిలో ఉత్తీర్ణత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ ఆంధ్రప్రభ ఏప్రిల్ 30. తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షల్లో 95 శాతం కమాన్ పూర్ మండలం లో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. కమాన్ పూర్ మండలంలోని మూడు పాఠశాలలో పదో తరగతిలో 129 విద్యార్థులు హాజరు కాగా 123 మంది ఉత్తీర్ణత కాగా 95 శాతం సాధించారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 63 మంది విద్యార్థులు హాజరు కాగా 60 విద్యార్థులు 95.2 శాతం ఉత్తీర్ణుల య్యారు. రొంపి కుంట పాఠశాలలో 42 మంది విద్యార్థులు హాజరు కాగా 41 మంది 97.61 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే జూలపల్లి లో 24 మంది విద్యార్థులకు గాను 22 మంది విద్యార్థులు 91.6 శాతం ఉత్తీర్ణులయ్యారు. కాక జూలపల్లి విద్యార్థి పి. శ్రీవరుణ్ 572 మార్కులు సాధించాడు. అలాగే రొంపి కుంట పాఠశాల విద్యార్థులు అక్షర 566, ప్రజ్ఞ 554, రాకేష్ 552, రఘునాథ్ 545, సహస్ర 536, అలాగే కమాన్ పూర్ పాఠశాల విద్యార్థులు శ్రీ వర్ష



548 మార్కులు, శ్రీవేణి 538 మార్కులు, శ్రీమాన్ 526 మార్కులు, సాయి పూజ 521 మార్కులు, హర్షిత 504 మార్కులు, అలాగే జూలపల్లి పాఠశాలలో ఈ హార్దిక్ 562 మార్కులు, కోయడ అక్షిత 554 మార్కులు, హర్షవర్ధన్ 553 మార్కులు సాధించారు. మొత్తం కమాన్ పూర్ మండలం లో 90 శాతం ఉత్తీర్ణత రావడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ అభినందించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**సూర్య ఎండపల్లి**

మండలంలోని పాత గూడూరు గ్రామానికి చెందిన ఉప్పు మల్లేశం లక్ష్మి దంపతుల కుమారుడు ఉప్పు సాగర్ శ్రీలత వివాహ వేడుకల్లో సంక్షేమ శాఖ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప్పు రాజయ్య, ఏలేటి కృష్ణారెడ్డి, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పెద్దపల్లి టీజీ ఎం ఆర్ ఇ ఐ ఎస్ రంగంపల్లి లోని విద్యార్థిని విశ్వ శ్రీ 586 సాధించడం విశేషం కాగా, జెడ్పీ హెచ్ ఎస్ నిట్టూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన నిత్య మీనన్ 584 సాధించగా , ఎం జె పి టి బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ రిషిత 566 సా ధించారు. పెద్దపల్లి మండలం లోని 18 ఉన్నత పాఠశాలల నుండి 556 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులోనుండి 539 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించ గలిగారు. మండలం లో 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు రంగంపల్లి, నిట్టూరు, వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, రాఘవపూర్ , కొత్తపల్లి, జి హెచ్ ఎస్ పెద్దపల్లి, పెద్దబొంకూర్ మారేడుగోండ, రాగినేడు, మూలసాల హైస్కూల్ లు 100% ఉత్తీర్ణత సాధించాయి. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులను పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సీఆర్పీలు అభినందించారు.

# ఎలిగేడు మండల్ టాపర్ గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సాహిత్య

**సూర్య ఎలిగేడు**



పదవ తరగతి పరీక్ష బుధవారం ప్రకటించిన రిజల్ట్ లో ఎలిగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ని కోడూరి సాహిత్య 549 మార్క్ ల తో మండల్ టాపర్ గా నిలిచారు.ఇజ్జగిరి ప్రణవి ( సుల్తాన్ పూర్)516 మార్క్ లతో రెండవ ర్యాంక్ లో నిలిచారు. రామచరణ్ 509 (దూళి కట్ట )మార్క్ లతో మూడవ ర్యాంక్ లో నిలిచారు.మండలం లో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలండగా ఎలిగేడు 21,సుల్తాన్ పూర్ 25. దూళి కట్ట 23 మంది పరీక్షలు మొత్తం 69 మందికి గాను అందరు ఉత్తీర్ణులయ్యారు. బుధవారం మండల టాపర్ సాహిత్య సెకండ్ ర్యాంక్ ప్రణవి థర్డ్ ర్యాంక్ రామ్చరణ్ లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనసూరి నరేంద్ర చారి,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గంధ్ర దేవేందర్ రావు,దూళికట్ట హెచ్ఎం బిజిలి సదయ్య పాల్గొన్నారు.

# కొత్తపల్లి రైల్వే గేట్ వద్ద గ్రామస్థుల ఆందోళన...


**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం కొత్తపల్లి వద్ద రైల్వే శాఖ అండర్ పాస్ దారి నిర్మించడంతో అదే గ్రామానికి వెళ్లే 37 నెంబర్ గేట్ ముసివేశారు. దీంతో ఆ గ్రామంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇబ్బందులు పడుతున్నాం ని, మూసివేత నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తుల ఆధ్వర్యంలో బుధవారం గేటు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ 37 నెంబరు గేటు ముసి వేయడం వలన విద్యార్థులు, రైతులు సుమారు 3 కీలోమీటర్లు తిరిగి పాఠశా లకు, పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు పునరాలోచన చేసి మూసిన గేట్ తిరిగి నడిపించాలని గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో బాలసాని క్రాంతిలెనిన్, ఎల బోతారం శంకరయ్య, కళవేన రాజ్యయ్య, కళవేన శ్రీనివాస్, సబ్బు సతీష్, పల్లె సదానందం, సుకుర్, కళవేన అశోక్, పల్లె సుందర్, పల్లె సాయి, కళవేన సతీష్, మద్దుల రాజేందర్, ప్రతాప్, శ్రీనివాస్, అరుణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.





# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 1 మే 2025 6 పేజీ


## 5.74 లక్షల మెట్రిక్ టన్నుల

# ధాన్యం సేకరణ పూర్తి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

### - వీ.సీ ద్వారా కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల సమీక్ష




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో 5.34 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం 40 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతోందని అన్నారు. ఇంకనూ లక్షన్నర మెట్రిక్ టన్నుల వరకు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు (మిగతా 10లో)



## అంబేద్కర్ అడుగు

# జాడల్లో నడవాలి

### - రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య- బాన్సువాడ**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ,ఆమహనీయుడు చేసిన సేవలు వెలకట్టలేమని రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్నడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రతి ఒకరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాల సాధనకోసంముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ నాయకులు ఆయనను పూలమాలలు, శాలువా,జ్ఞాపిక తో సత్కరించారు.కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మండలప్రజాప్రతినిధులు, అంజిరెడ్డి, నర్సింలు, మైసయ్య, ఉద్దర హనుమాన్లు, రోహిత్, దేవారం సాయి రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసును చేధించిన

# లింగంపేట్ పోలీసులు

### - నగల కొరకు మహిళను హత్య చేసిన నిందితుడి అరెస్టు రిమాండ్

### - ఎస్పీ రాజేశ్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈ నెల 20 లింగంపేట్ మండల కేంద్రంలోని దారుణ హత్యకు గురయిన అమ్ములు లక్ష్మిని హత్య చేసిన నిందుతుడు లింగంపేట్ మండలంలోని కన్నాంపూర్ గ్రామానికి చెందిన పాత నేరస్తుడు గ్యారబోయిన శ్రీకాంత్ గా గుర్తించినట్లు జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర తెలిపారు.లింగంపేట్ పోలీస్ లు చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో హత్య చేసిన నిందితున్ని పట్టుకున్నట్టు బుధవారం కామారెడ్డి పోలీస్ ఎస్పీ కార్యాలయంలో విలేకరులకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వెల్లడించిన (మిగతా 10లో)






# ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 10లో

### - సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్

### - భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ కమీషనర్




## టెన్త్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన

# కేఓఎస్ విద్యార్థిని కృతి

10లో





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
గురువారం 01 మే 2025 పేజీ 07



## యాసంగి ధాన్యం కొనుగోలు
# ప్రక్రియ వేగవంతం చేయాలి




**- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మంచిర్యాల ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, అకాల వర్షాలు,ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ యాసంగి 2024- 25 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని,ఇందు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు,నీడ,ఓ.ఆర్.ఎస్,గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన మిల్లులకు వెంటనే తరలించాలని,అకాల వర్షాలు,వడగాలులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సి.ఎం.ఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు.

మిగితా... 2లో

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ యాసంగి 2024- 25 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్, గోని సంచులు, టార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు, గోదాములకు వెంటనే తరలించాలని సూచించారు. అకాల వర్షాలు,



వడగాలులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సి ఎం ఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు. యాస ంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ( మిగితా..2లో )

## బసవేశ్వర చరిత్ర
# భావితరాలకు అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :

హైందవ మతాన్ని సంస్కరించిన బసవేశ్వరుడి చరిత్ర భావితరాలకు



అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని కర్ణాటక రాష్ట్రంలో బాగేవాడి గ్రామంలో జన్మించిన బసవేశ్వరుడు 12 వ శతాబ్దంలో హైందవ



మతాన్ని సంస్కరించిన వారిలో ప్రముఖుడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని, లింగాయత ధర్మం స్థాపించి వచన సాహిత్యంతో కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేశారని అన్నారు. బసవేశ్వరుడు తన వచనాలను సులువుగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో బోధించేవారని, ఇలాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలిబిన్ అహ్మద్, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :



అదిలాబాద్ లో బుధవారం బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పట్టణంలోని బసవేశ్వర చౌక్ లో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వర జీవితం ఆదర్శప్రాయమని అన్నారు.

## భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను
# రైతులు తెలుసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను, ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ (షాది ఖాన) నందు భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత,తహశిల్దార్ రఫతుల్లాలతో కలిసి హాజరయ్యారు. ( మిగితా..3లో )

# భూ భారతితో
## భూ సమస్యలు పరిష్కారం

బేల, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :

రైతులు భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. భూభారతి చట్టం ద్వారా అనేక రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయనిపేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులు వారి వారి సమస్యలను కలెక్టర్ కు విన్నవించగా పరిష్కార దిశగా పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు జిల్లాలోని అన్ని మండలాల్లో విజయవంతంగా కొనసాగి బుధవారంతో ముగిశాయని కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ధరణి కంటే భూభారతితో అనేక భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీవో వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారి మనోహర్, తహసిల్దార్ రఘునాథ్ రావు, ఎంపీడీవో మహేందర్ కుమార్, వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే
## కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్: రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు.యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎలాంటి తప్ప, తాలు,మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, ఇందు కొరకు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్స్, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్ తదితర



వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు నేటికీ 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 138 కేంద్రాల ద్వారా 24603 టన్నుల ధాన్యం 2724 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 8.47 కోట్ల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

## ఉత్పత్తి ఉత్పథకతపై సమీక్షా సమావేశం
## - ఏరియాలో ఏప్రిల్ మాసంలో 70 శాతం బొగ్గు ఉత్పత్తి
## - ఏరియా జిఎం జి దేవేందర్

మందమర్రి, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్.

మందమర్రి ఏరియాలో ఏప్రిల్ మాసంలో నిర్దేశించిన లక్ష్యాలలో 70శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్



హాల్లో బుధవారం నిర్వహించిన ఉత్పత్తి ఉత్పదకపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియాలో ఏప్రిల్ మాసానికి గాను 2.22 లక్షల టన్నులకు గాను 1.55 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. కేకే 5 గనిలో 16000 వేల టన్నులకు గాను 16765 టన్నులు, కాసిపేట గనిలో 19000 టన్నులకు గాను 12248 టన్నులు, కాసిపేట2 గనిలో 16500 టన్నులకు గాను 12442 టన్నులు, శాంతిఖనిలో 10 వేల టన్నులకు గాను 1403 టన్నులు, కేకే ఓసిపి లో 1 లక్ష 60 వేల టన్నులకు గాను 112418 టన్నులు సాధించడం జరిగిందన్నారు. ఏరియా లోని కేకే 5 గనిలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని మిగతా గనుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. కార్మికులు, సూపర్వైజర్లు అధికారుల సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం, వెంకటరమణ, డీజీఎం ఐఈడి రాజన్న, డీజీఎం ఎఫ్& ఎ, ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, డివైపిఎం మైత్రేయ బందు తదితరులు పాల్గొన్నారు.

## రాయపూర్ ,కాండ్లీ గ్రామంలో
## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

లోకేశ్వరం,ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్



లోకేశ్వరం మండలం రాయపూర్ కాండ్లీ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు,ఏపిఎం మల్లేష్ రైతుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏపీఎం మల్లేష్, పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320,బి గ్రేడ్ ధాన్యానికి 2300 ధర ప్రభుత్వం కల్పిస్తుందని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు.కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐకెపి మహిళలు,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు సన్మానం

బేల, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :

సివిల్ సర్వీసెస్ డేను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ రాజార్షి షా ను మండల విలేకరులు శాలువా కప్పి సన్మానించారు.



## భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను, రైతులు తెలుసుకోవాలి
## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా రైతులకు భూమిపై హక్కు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల పూర్తి వివరాలతో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు సమగ్ర విచారణ జరిపి పట్టా చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం నమోదు చేయడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల




రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని




రకాల సమస్యలను తెలుసుకొని జూన్ 2వ తేదీ వరకు పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని,మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్
## - నారి శక్తి ప్రోగ్రాం, పెట్రోలింగ్ డ్యూటీతో పాటు అవేర్నెస్ కార్యక్రమాలు.: నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

నిర్మల్ ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్.

నారి శక్తి ప్రోగ్రాంలో బాగంగా మహిళా సిబ్బంది చేసే పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు అవేర్నెస్ కార్యక్రమాలు.ప్రతి బుదవారం నారి శక్తి పోగ్రాంలో బాగంగా ఈ రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో మహిళ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు సైబర్ మోసాలు, ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల దుష్పలితాలు, మద్యం తాగి వాహనాలు నడపటం వాళ్ళ సంభవించే ప్రమాదాలు వాటికి కారకులపైన తీసుకునే చట్ట పరమైన చర్యలమీద అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. ముఖ్యంగా గ్రామాల్లో తిరిగి గ్రామ ముఖ్యులను కలసి శాంతి భద్రత సమస్యలను కనుక్కోవటం జరిగింది. వారితో మాట్లాడి గ్రామాల్లో కొత్తవారు కనిపిస్తే వెంటనే 100 కి కాల్ చేయాలని, చైన్ స్నాచ్ దొంగల బారిన పడకుండా తీసుకోవాలన జాగ్రత్తలు, వేసవి సెలవుల్లో బయటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా వివరించటం జరిగింది. అదనంగా పెట్రోలింగ్ బాధ్యతలు, 100 డయల్ కాల్, ఆఫెండర్ ల కదలికలు తనికి చేయటం వంటి బాధ్యతలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ , ఏ.ఎస్పీ భైంసా, రాజేష్ మీన , ఏ.ఎస్పీ నిర్మల్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు మరియు మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## ఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిన జన్నారం మండల విద్యార్థులు

జన్నారం, ఏప్రిల్ 30, సూర్య మేజర్ న్యూస్ :

గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలను మండలంలోని 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు రెండు గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఒక కేజీబీవీ పాఠశాలతో పాటు మూడు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని అన్ని పాఠశాలలో కలిపి 620 మంది విద్యార్థులకు గాను 620 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ యోగేశ్వర్ 600 మార్కులకు గాని 582 మార్కులు సాధించారు. అదేవిధంగా వేల్పుల నరేందర్ 570 మార్కులు సాధించడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరోసారి విజయకేతనం ఎగురవేసింది. మల్యాల శైనిత అనే విద్యార్థిని 600 మార్కులకు గాను 577 మార్కులు సాధించి మండలంలోని రెండవ స్థానం దక్కించుకుంది. అలాగే ఇదే పాఠశాలలో సిరివెన్నెల అనే విద్యార్థిని (563), గంగోత్రి (559), అభిరామ్ (557), సహస్ర (555), మానస (551) మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 29 మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా సాధించారు. ఈ విద్యార్థులను రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, డీన్ హేమలత షిండే లు అభినందించారు. అదేవిధంగా స్లేట్ హైస్కూల్ లో 127 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100% ఉత్తీర్ణులు అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో అజ్మీర సోనాలి అలాగే అదిబా సాహెర్ అనే విద్యార్థులకు 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి మోగించారు. అలాగే ఈ పాఠశాలలో 127 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 103 మంది విద్యార్థులు 80 శాతానికి పైగా మార్కులు సాధించినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అలాగే జయరాణి హైస్కూల్లో ప్రణీత్ కుమార్ అనే విద్యార్థి రెండు మార్కులు సాధించారు. మిగతా విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని జయరాణి ప్రిన్సిపల్ మధుసూదన్ తెలిపారు.

## కేజీబీవీలో 100% ఉత్తీర్ణత

వాంకిడి ఏప్రిల్ 30,సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కేజీబీవీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జెడ్పీఎస్ఎస్ వాంకిడి పాఠశాలలో 89.5 శాతం, ఆశ్రమ బాలికల పాఠశాలలో 89.9 శాతం, ఇందాన్ని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 57 శాతం, షిరిడి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 55 శాతం, ఉతిరథ సాధించారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలలో మొత్తం 2 9 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరుకాగా 174 మంది ఉత్తీర్ణత సాధించారు విద్యార్థి జాడి కార్తీక్ 513 , జే వాణి 58 మార్కులతో మండలంలో టాపర్లుగా నిలిచారు.



# 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

(6 పేజి తరువాయి)

ఉన్నాయని మంత్రుల దృష్టికి తెచ్చారు. ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాకు రాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని, ముఖ్యంగా జిల్లాకు ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, గన్నీ బ్యాగులు వంటి వాటి కొరత లేదని అన్నారు. ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి వెంటదివెంట రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రూ. 875 కోట్ల మేరకు బిల్లుల చెల్లింపులు జరిగాయని కలెక్టర్ వివరించారు. అయితే సన్నలకు సంబంధించిన బోనస్ డబ్బులు మంజూరు కావాల్సి ఉందని అన్నారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడ కూడా రైతులు ధాన్యం అమ్మకం విషయంలో ఇబ్బంది పడకుండా చూడాలని, ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా పోలీస్, రవాణా శాఖలతో సమన్వయాన్ని పెంపొందించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సకాలంలో అందించేలా చూడాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ధాన్యం నిల్వలను కేటాయించాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ముందస్తుగానే రైతులకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. మరో రెండు, మూడు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్, భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలలో ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లింగంపేట్ తహసీల్దార్ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిసిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూలి భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ లింగంపేట్ మండలంలో ఉన్న 23 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, సుమారు 3700 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. సర్వే నెంబర్ సమస్యలు, విస్తీర్ణ సమస్యలు, సాదా బైనామ దరఖాస్తులు మొదలగు పలు రకాల భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు, భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్, భూ కొలతల సహాయ సంచాలకులు ఏం.శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**సూర్య-బిక్కనూర్**

పదో తరగతి పరీక్షల్లో మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారు... బుధవారం 10వ తరగతి పరీక్షల ఫలితాలలో పాఠశాలకు చెందిన విగ్నేష్ 578 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు. అలాగే మండలంలో రెండవ స్థానంలో జక్కుల కౌశిక్ యాదవ్ 574 మార్కులు సాధించాడు. మూడో స్థానంలో నిలిచిన బూర్ల ఋషికేష్ 569 మార్కులు సాధించారు. అలాగే పాఠశాలలో 32 మందికి గాను 22 మంది విద్యార్థులు 500కు పైన మార్కులు సాధించగా, మిగతా పదిమంది 480 లోపు సాధించి 100% ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా మండల మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకుని చైతన్య విద్యానికేతన్, విద్యార్థులు మరోసారి సత్తా చాటారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్ మాట్లాడుతూ పాఠశాల అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన జరగడంతో మరోసారి 100% ఫలితాలు వచ్చినట్లు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రానున్న కాలంలో ఉన్నత





చదువులు చదివి తాము చదువుకున్న పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి దేశానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు ఉన్నారు

# టెన్త్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కేఓఎస్ విద్యార్థిని కృతి

**సూర్య ఇందూర్**

పదో తరగతి ఫలితాల్లో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ (కేవోస్) విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టిం చారు.పాఠశాలకు చెందిన ఎస్.కృతి 596 ఎస్ఎస్సి మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఛైర్పర్సన్ విజయలక్ష్మి తెలిపారు.596 మార్కులతో స్టేట్ ఫస్ట్ కేవోఎస్ విద్యార్థిని కృతి పదో తరగతి ఫలితాల్లో 596 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు కైవసం చేసుకుంది.హిందీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు శాతం గ్రేడ్ పాయింట్లు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా విద్యార్థినిని కాకతీయ యాజమాన్యం అభినందించింది.రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించి విద్యాసంస్థకే కాకుండా జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిందని డైరెక్టర్లు రామోజీరావు, తేజస్విని, రాజా కొనియాడారు. అనంతరం విద్యార్థిని కృతి మాట్లాడుతూ.. కేవోఎస్ స్కూల్ అందించిన ఉత్తమ విద్యతోనే తాను స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగలగానని తెలిపింది. ప్రతి సబ్జెక్టులో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని వివరించింది. డైరెక్టర్లు రామోజీ,డైరెక్టర్ తేజస్విని ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి విద్యార్థి రాణించేలా వెన్నంటి ప్రోత్సహించారని తెలిపింది. అంతేకాకుండా తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని చెప్పింది.అందరి కృషి వల్లే తాను మొదటి ర్యాంకు సాధించినట్లు వెల్లడించింది.రాష్ట్రస్థాయిలో కేవోఎస్ మరిన్ని ర్యాంకులు కేవోఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరిన్ని ర్యాంకులు సాధిం చారు. నితీష్ (591 మార్కులు), ఎస్ఎస్వి.అఖిల్ (590), డి.కృతి (587), సాయి శ్రేయస్, వర్షిని(586),ఆదిబా సిద్ధికి, గౌతం (585),జశ్వంత్ (584),అస్త గౌర్ (583),భవాని,యోచన (582) మార్కులతో రాష్ట్ర స్థాయిలో మెరిశారు.ఈ సందర్భంగా వీరిని కాకతీయ యాజమాన్యం అభినందించింది.

# హత్య కేసును ఛేదించిన లింగంపేట్ పోలీసులు

(6 పేజి తరువాయి)

వివరాలు ఈ విధంగా ఉన్నాయి నగల కోసమే గ్యారబోయిన శ్రీకాంత్ అమ్ములు లక్ష్మిని హత్య చేసినట్లు పేర్కొన్నారు.శ్రీకాంత్,అమ్ములు లక్ష్మి లు ఇద్దరు కలిసి లింగంపేట్ మండల కేంద్రంలోని లక్ష్మి ఇంటి ముందు మసీదు నిర్మాణ కూలీ పనులకు వెళ్లారు.అక్కడ వీరికి పరిచయం ఏర్పడింది.అమ్ములు లక్ష్మి పైన ఉన్న బంగారు ఆభరణాల పై శ్రీకాంత్ కన్నుపడింది.వాటిని ఎలాగైనా దొంగలించాలని నిశ్చయించుకొని లక్ష్మి ఇంట్లోకి ఈ నెల 20 న సాయంత్రం వెళ్లి ముందున్న పరిచయం ప్రకరంగా నమ్మకముగా మాట్లాడి అతను పన్నిన పథకం ప్రకారం ఇంట్లో ఎవరు లేనిది గమనించి చీరతో ఉరి బిగించి హత్య చేసి ఆమె వద్ద ఉన్నా బంగారు,వెండి ఆభరణాలు నగదు సెల్ ఫోన్ తో సహా దొంగలించి పారిపోయాడన్నారు.మృతి రాలి కుమార్తె శిరీష లింగంపేట్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆమె ఫిర్యాదు మేరకు లింగంపేట్ పోలీస్ లు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభించి కేసును చేదించారన్నాడు.హత్య కేసు చేదించిన ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్, లింగంపేట్ ఎస్సై వెంకట్రావు,కానిస్టేబుల్ లు మురళి,జవ్వి నాయక్,ఐటి కోర్ శ్రీనివాసులను ఎస్పి అభినందించారు.నిందితుడు శ్రీకాంత్ పై అలాపూర్ పోలీస్ స్టేషన్,గెట్ కేసర్ పోలీస్ స్టేషన్,సదాశివ నగర్ పోలీస్ స్టేషన్, లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో 4 కేసులు,సైఫాబాద్ పోలీస్ స్టేషన్,మహేశ్వరం పోలీస్ స్టేషన్,లలో పలు కేసులు నమోదైనవని అయన అన్నారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు సిఐ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో నిజామాబాద్

## - ఆర్మూర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం



**సూర్య ఇందూర్**

ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఇచ్చిన మార్కుల పరంగా చూస్తే డి. రాఘవేంద్ర 589 మార్కులు సాధించి ఆర్మూర్ డివిజన్ లోనే ప్రథమ స్థానంలో నిలిచారని, బి. సాన్వి 583 సాధించిన రెండవ స్థానంలో నిలిచిందని తెలపారు. మొత్తం 44 విద్యార్థులు ఉండగా అందులో 580 కి పైగా 6 మంది విద్యార్థులు 570 కి పైగా 8 మంది విద్యార్థులు 560 కి పైగా 7 మంది విద్యార్థులు 550 కి పైగా 8 మంది విద్యార్థులు 540 కి పైగా 4 మంది విద్యార్థులు 520 కి పైగా 3 విద్యార్థులు మిగిలిన విద్యార్థులు ఎంతా ప్రథమ శ్రేణిలో పాసై ఆర్మూర్లోనే కొత్త రికార్డులను సృష్టించారని తెలిపారు. ఈ వేడుకలలో పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి , డీజీఎం రమణ రెడ్డి ,ఎజిఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ. పదవ తరగతి రెండవ బ్యాచ్ లోనే ఇంత అద్భుత మైన ఫలితాలను అందించడానికి సహకరించిన తల్లి-దండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే రెండవస్థానంలో నారాయణ విద్యార్థులు నిలిచినందుకు గాను వర్షం వ్యక్తం చేశారు.రాబోయే సంవత్సరంలో కూడా ఇంతకంటే అద్భుత మైన ఫలితాలను అందించాలని తెలిపారు.ఈ ఆనందో-త్యాహంలో నారాయణ పాఠశాల బృందం పాల్గొన్నారు.

# పదో తరగతి 2025 ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సంచలనాత్మక ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా ఫలితం ఏదైనా అగ్రస్థానం అల్ఫోర్సే నని మరోసారి నిరూపించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక ప్రణాళిక ప్రారంభంలోనే పలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని ఆ సూచనలను కఠినంగా అమలుపరిచి విద్యార్థుల్లో విజయ రహస్యాన్ని పెంపొందిస్తామని వారు తెలిపారు. ఈ క్రమంలో యస్.యస్.సి ఫలితాలలో పాఠశాలలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించారని తెలుపుతూ బి. సాత్విక్ 589, ఎ.విష్ణుప్రియ, కె.శివరాణి, 588, కె. ఐశ్వర్య 587, యన్.సాత్విక్, ఎ. అన్విత్ 586,వి. అక్షర, జి. సహస్ర, సిహెచ్ ఆశ్రయ, టి. చరణ్కుమార్ వి. అక్షర 585, టి. అక్షర, జి.శ్రీమేధా, వి.శివచరణ్, పి. గణేశ్, యన్. మధుశాలిని, కె. వినయ్ 584, ఎన్.నేహా, టి. నిత్య, జి. అఖిలా రెడ్డి, కె. ప్రణయ్, పి.అఖిల్ రావు 583, జి.సహజ 582, డి. విశ్వతేజ, కె. శోభన, కె.ఆలియా, యం.హర్షి, జి. ఐశ్వర్య, టి. కిషోర్ 581, యం. శృతకీర్తి, యం.డి. ముఖీత్, ఆర్. మౌనిమా, కె.సహస్ర రెడ్డి, వి. బృహతి, ఎ.రంజిత్ రెడ్డి, కె. సుకృతి 580 మరియు తదితర విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘనవిజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు.1140 విద్యార్థులకు గాను 861 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని 35 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 110 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా, 341 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారని చెప్పారు.రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, అల్ఫోర్స్ విద్యా సంస్థలను అగ్రభాగాన నిలిపి నందుకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజే శారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పుష్పగుచ్చాలతో పాటు స్కోరు కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది. తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్.ఎస్.సి-2025 ఫలితాలలో
# కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి

**సూర్య కరీంనగర్**



పదో తరగతి ఫలితాల్లో నగరం లోని11వ డివిజన్ కట్టరాంపూర్లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు మరొకసారి అత్యుత్తమ మార్కులతో విజయ దుందుభి మోగించారు. పాఠశాల నుండి మొత్తంగా 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100% ఉత్తీర్ణతతో 11 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైన రావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ గారు తెలిపారు. ఇందులో సుశాంక్-556 మార్కులు, పూర్ణ శ్రీ - 546 మార్కులు, హారిక -529 మార్కులు, శ్రీజ - 524 మార్కులు, హరిమిత్ కౌర్ - 522 మార్కులు, సిద్ధార్థ- 521 మార్కులు, అనీష్-517 మార్కులు, లక్ష్మీ మనోజ్ఞ-516 మార్కులు, శాన్విత్-510 మార్కులు, రోహిత్- 507 మార్కులు, సాయి రక్ష- 501 మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపల్ గున్నాల అర్చన, అధ్యాపక బృందం అభినందించారు. ఆ తర్వాత పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించుకుంటూ, నాటి జిపిఏ సిస్టంలో గాని నేటి మార్కుల సిస్టంలో గాని మా విద్యార్థులకు ఎవరు సాటి లేరు అని నిరూపించుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలియజేస్తూ ఇట్టి ఘనవిజయమునకు సహకరించిన విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందమునకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### పదవ తరగతి ఫలితాలలో
## సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్**




జ్యోతి నగర్ కరీంనగర్లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విజయ దుందుబి మోగించారని పాఠశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ ఈరోజు ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మొత్తం హాజరైన 43 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. పాఠశాల టాపర్ బి.సౌమ్య 566 మార్కులు,రెండవ టాపర్ జీ.కీర్తన 560 మార్కులు, మూడవ టాపర్లు ముగ్గురికి 557 కే.సాయి విక్రాంత్, జి.రక్షిత్ రెడ్డి, ఎన్. శ్రీ చరణ్,నాలుగవ టాపర్ ఎం. సాయిప్రియ, ఐదవ టాపర్ జి.సుమశ్రీ 553, ఆర్. వృతిక రెడ్డి 550 మార్కులు సాధించారని 550కి పైగా 8 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాసరావు ప్రిన్సిపల్ వి.కుమారస్వామి ప్రధానోపాధ్యాయురాలు ఆర్ ధనలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

### పదవ తరగతి ఫలితాలలో
## వికాస్ విద్యార్థుల ప్రభంజనం


**సూర్య కొత్తపల్లి**




కొత్తపల్లి మండలంలోని బావు పేటలో గల వికాస్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలోను ప్రభంజనం సృష్టించారు. పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ తమ విద్యార్థి తేజస్ 561వ మార్కును సాధించినట్లు తెలిపారు. వికాస్ పాఠశాలలో విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి ఉత్తమ మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని ,విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెంట్ పాల్స్ హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో 100% విజయం సాధించింది

**సూర్య కరీంనగర్**




నగరంలోని సెంట్ పాల్స్ హై స్కూల్ ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం విజయాన్ని నమోదు చేసింది. ఈ ఘనత సాధించినందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా విద్యార్థులు చూపించిన అంకితభావం, గురువుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ గొప్ప ఫలితాన్ని సాధించగలిగాము” అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని మాట్లాడుతూ, “విద్యార్థుల కృషికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో కూడా వారు ఇలాంటి విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ వాతావరణం ఉత్సాహంగా మారింది. విజేత విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

## రాష్ట్ర స్థాయి మార్కులతో వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల విజయకేతనం

**సూర్య కరీంనగర్**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు నిన్న ప్రకటించిన పది ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరచారు.గర్రెపల్లి దేవ(587)రాష్ట్ర స్థాయి మార్కులను సాధించడమే కాక,పరీక్షలకు హాజరైన 50 మంది విద్యార్థులలో 31 మంది 62శాతం విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించారు.ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం హర్షణీయమని,విద్యా సంస్థలు విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జె మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏ వో తుంగాని సంపత్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### S.S.C 2025 ఫలితాలలో
## పారడైస్ విద్యార్థుల విజయకేతనం

**సూర్య కొత్తపల్లి**




బుధవారం వెలువడిన S.S.C ఫలితాలలో రేకుర్తిలోని పారడైజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి గారు తెలిపారు. పాఠశాల విద్యార్థులు G.లాస్య-579, MD. షాజ హాద్- 572, V. అజయ్ -569, SD. యాసిన్- 565, K.చతుర- 564, మున్నజా -563 A. రిత్విక -562, P.శ్రీమాన్ రెడ్డి-560 తదితరులు అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.నిరంతర పర్యవేక్షణ, చక్కటి పాఠ్యప్రణాళిక ఉత్తమ విద్య బోధనతో ఇంతటి ఘనవిజయం సాధ్యమైందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి అకాడమిక్ సీఈవో ఉమాకాంత్ ప్రిన్సిపాల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ఎస్వీజెసి విద్యాసంస్థలు,
# జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ , కోరా విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్**

బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో జాన్సన్ గ్లోబల్ హై స్కూల్ , కోరా పాఠశాల విద్యార్థులు. ప్రభంజనం సృష్టించాయి. ఈ సందర్భంగా విద్యా సంస్థల ప్రిన్సిపాల్, డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ పటిష్టమైన విద్యా ప్రణాళిక కు ప్రతి విద్యార్థి సక్సెస్ ప్రధాన ఉద్దేశంగా మా కరికులం ను డిజైన్ చేయడం జరిగింది. దీనికి అహర్నిశలు ఉపాధ్యాయ వర్గం విద్యార్థి వర్గం అందరి సమిష్టి కృషితో ఈరోజు రాష్ట్రస్థాయిలో కార్పొరేట్ స్కూల్లకు దీటుగా విజయ దుందుభి మోగించామని చెప్పడానికి గర్వపడుతున్నాం ఫలితాలలో విద్యార్థులు రాష్ట్ర




స్థాయిలో సాధించిన మార్కులు కే వినూత్న 580, మార్కులు సాధించగా, ఏ తరుణిక, పూజిత, ఎన్ శ్లోకా రెడ్డి, 572,572,572, మార్కులు సాధించగా, బి శ్రీ వర్ష,570, శ్రీకర్, 569, 566 టి, శౌర్య తేజ, సాధించారు.ఏ, సహస్ర, 564, పి. అక్షయ్ 561. ఏ,మనుజ్ఞ 557, లిఖిత గుప్తా, 552, పరంకుశం శ్రీహర్ష549 మార్కులు సాధించగా, 500 కు పైగా 50 మెంబెర్స్ మార్కులు సాధించారు.,విద్యార్థులు 100% పాస్. అత్యధికంగా స్టేట్ లెవెల్ మార్కులు సాధించిన మా విద్యార్థులకు, వారికీ సహకరించిన తల్లిదండ్రులకు మా శు భాకాంక్షలు. ఎస్వీజెసి యాజమాన్యం వూట్కూరి మహిపాల్ రెడ్డి, మేడ వెంకట వరప్రసాద్, కాంతలా రాంరెడ్డి, వంగళ సంతోష్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ విద్యార్థులను అభినదించారు.




# పదవ తరగతి ఫలితాల్లో పారమిత విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.ఇట్టి ఫలితాలలో 577 మార్కులతో రామోజుల సాయీశ్వర్, 573 మార్కులతో గంగిల సాన్విత్ రెడ్డి , 571 మార్కులతో ఉమ్మెంతుల మనస్విని, 570 మార్కులతో అగస్త్య మహావీర అత్యధిక మార్కులు సాధి%శీ%చారు.550 ఆపైన మార్కులతో 39 మంది విద్యార్థులు, 500 మార్కులు ఆపైన 131 మంది విద్యార్థులు ఫలితాలు సాధి%శీ%చగా, 100% ఉత్తీర్ణతో పారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధి%శీ%చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. బాలాజీ తెలిపారు.పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యాలకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను



అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్ధతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా.ఇ. ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్, ప్రాచీ, వినోదరావ్, వి.యు. ఎం. ప్రసాద్, టి.ఎస్వి. రమణ, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయ కర్త శ్రీనాథ్, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్నందిచిన తల్లి తండ్రులకు చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు కృతజ్ఞతలు తెలియజేశారు.




# పది ఫలితాలలో భగవతి , ఆర్విన్ ట్రీ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక భగవతి , ఆర్విన్ ట్రీ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో విజయకేతనం ఎగురవేసారు. ఈ సందర్భంగా పాఠశాలల ఛైర్మన్ బి. రమణ రావు, డైరెక్టర్ బి. విజయలక్ష్మి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు కేవలం మార్కులు సాధించడమే కాదు , భవిష్యత్తులో ఉన్నత విద్యలో కూడా రాణిస్తున్నారని తెలిపారు. ఫలితాలలో హెచ్. మనస్విత శ్రీ - 578 , వి. సుశ్రుత్ - 577 , కె. వైష్ణవి - 575 , ఎం. సాయి అక్షయ రెడ్డి - 574 , జి. రవి చంద్ర - 573 , ఎ. చరణ్ - 572 సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు..




# బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు వరుసగా పదవ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సంవత్సరం ఎస్ ఎస్ సి ఫలితాలలో 575 మార్కులతో కె. స్మరణి సాధించి విజయదుందుభి మోగించారు. కె. స్మరణి - 575,జి. శ్రావ్య - 574,పి. నిశ్విక - 572,డి . శ్రీనిధి -567,కె. శ్రీనిధి - 555, వి. బిందు లహరి - 552, కె. హర్షవర్ధన్ - 551, ఎం. భవిత్ - 546, కె. హరిణి - 546, కె. అక్షిత - 544 పాటుగామొత్తం 37 మంది విద్యార్థులకు గాను 26 మంది 500 పైగా మార్కులు సాధించారు .పాఠశాల ప్రిన్సిపల్ , కరస్పాండెంట్ జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను, అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 570 పైగా 3, 550పైగా 7, 520 పైగా 19, 500 పైగా 26 (70%) 32 మంది విద్యార్థులు 80% పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య సివో ఐపిఎల్ బ్రాంచ్లో పదో తరగతి ఫలితాలు కరీంనగర్ పట్టణంలోనే టాప్ మార్కులు సాధించారని తెలియజేశారు అనంతరం ర్యాలీగా వచ్చి తెలంగాణ చౌక్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్ లను పంచుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోన్ ఏజీఎం ఎం.రాజుగారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2024-25 పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానాన్ని సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య సిఓఐపీఎల్ ప్రిన్సిపల్ రాజకుమార్ ఆచార్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో మా శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో టాప్ మార్కులు సాధించిన వీరేంద్రగిరి రాజశ్రీ 594/600 కరీంనగర్ జోన్ లో తిమ్మాపూర్ బ్రాంచ్ విద్యార్థిని శ్రీ హన్సిక 588/600 కరీంనగర్ పట్టణంలో ఉన్న టాప్ మార్కులు సాధించిన కరీంనగర్ సిఓ-ఐపీఎల్ విద్యార్థి ధీరజ్ రెడ్డి 587/600,ఆరుష్ 586/600 స్పందన 581/600 550 కి పైగా 40 మంది విద్యార్థులు 500 పైగా 52 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. మొన్న యుజిసి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కూడా టాప్ వన్ ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఏ పరీక్షలో లైన మా శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటుతారని తెలియజేశారు. భవిష్యత్తులో ఎలాంటి పోటీ పరీక్షల్లో లైన మా శ్రీ చైతన్య విద్యార్థులు పోటీపడి చదివి ఉత్తమ మార్కులు సాధించడం జరుగుతుంది. మా శ్రీ చైతన్య విద్యాసంస్థలలో అకాడమిక్స్ పై ప్రత్యేకంగా శ్రద్ధ పెడుతూ వారికి ఆలిండియా స్థాయిలో ఉన్న రిసోర్స్ పర్సన్ ద్వారా ఎల్లవేళలా వాళ్లకు వచ్చిన డౌట్స్ అన్ని క్లియర్ చేస్తూ సబ్జెక్ట్ టీచర్లు కూడా విద్యార్థులకు అండగా ఉంటూ వారికి భవిష్యత్తులో జరగబోయే పోటీ పరీక్షలలో మార్కులు ఎలా సాధించాలో తరగతి గదిలోనే నేర్పించడం జరుగుతుంది. దాంట్లో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు వారికి ఉన్న సమయంలో 10వ తరగతి విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన కల్పిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గా బోధన చేస్తున్నారు. ఇందుకోసం మా శ్రీ చైతన్య సిఓ ఐపీఎల్ బ్రాంచ్ లో ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల




డైరెక్టర్ సీమ, నాగేంద్ర, చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివరెడ్డి (ఏజీఎం ఆపరేషన్), అకాడమీ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ బ్రాంచుల ప్రిన్సిపల్స్, డీన్స్, సివో ఐపీఎల్ ఇన్చార్జులు,సి బ్యాచ్ ఇంచార్జు, పిఇటి లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.